కథ

# పేరులో ఏముంది!

-వేమూరి ఉషాకుమారి

**"అబ్బిగాడు** పనిచేసేది ఈ బ్యాంక్‌లోనే నాండి?" అన్న ప్రశ్నకు అదిరిపడి లెడ్జర్‌లోంచి తలపైకెత్తి చూసాడు రావు. "కాదండి" అని తన పనిలో నిమగ్నమయ్యాడు. ఉస్సూరని వెనుతిరిగారు రమేష్, సురేష్‌లు. జరిగిందేమిటంటే, ఇండియన్ బ్యాంక్, రాజమండ్రిలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న 'అబ్బిగాడు' అనే శాల్తీని కలవడానికి వచ్చారు వాళ్ళు. అప్పటికి రెండు బ్రాంచీలలో వారికి సముచిత సత్కారం జరిగింది. అవును మరి. పేరు సరిగా చెప్పకుండా 'అబ్బిగాడు', పొడవుగా వుంటాడు, నుదిటిమీద మచ్చవుంటుంది, సన్నగా వుంటాడు అని వర్ణిస్తే... భూమ్మీద ఏ మనావ మాత్రుడైనా అబ్బిగాడిని చూపించడం సాధ్యమా?

ఈమధ్య ఒక పెళ్ళిలో వాళ్ళిద్దరికీ స్నేహితుడు కలసి అబ్బిగాడు రాజమండ్రిలో ఇండియన్ బ్యాంక్‌లో పనిచేస్తున్నాడని చెప్పాడు. పెళ్ళి భోజనశాలలో అష్టావధానం చేస్తూ ప్లేటు పడిపోకుండా మ్యానేజ్ చేస్తూ ఈ మాత్రం వివరాలు విన్న రమేష్ అంతకే సంతోషపడిపోయాడు.

రమేష్ వాళ్ళ ఇంట్లో 15ఏళ్ళ క్రితం ఒక కుటుంబం అద్దెకుండేవారు. వాళ్ళ అబ్బాయి ముద్దు పేరు అబ్బిగాడు. ఐదేళ్ళపాటు కలివిడిగా వుండి వాళ్ళ నాన్నగారి ఉద్యోగ రీత్యా బదిలీ అయి కాకినాడ వెళ్ళిపోయారు. కొన్నాళ్ళు అడపా, తడపా ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచి, తరువాత కాలదోషం పట్టి ఆగిపోయాయి. ఈమధ్య ఒక పెళ్ళిలో వాళ్ళిద్దరికీ స్నేహితుడు కలసి అబ్బిగాడు రాజమండ్రిలో ఇండియన్ బ్యాంక్‌లో పనిచేస్తున్నాడని చెప్పాడు. పెళ్ళి భోజనశాలలో అష్టావధానం చేస్తూ ప్లేటు పడిపోకుండా మ్యానేజ్ చేస్తూ ఈ మాత్రం వివరాలు విన్న రమేష్ అంతకే సంతోషపడిపోయాడు.

రాజమండ్రి వచ్చి, సురేష్ సాయంతో ఇండియన్ బ్యాంక్ వివరాలు తెలుసుకోలేమా అని అత్యాసకి పోయి, అప్పటికి రెండు బ్రాంచీలలో భంగపాటు పడ్డాడు. చివరికి అబ్బిగాడిని కలువకుండానే వెనుతిరగాల్సొచ్చింది.

రమేష్ మూడ్ చూసి సురేష్ బుజ్జగిస్తూ అన్నాడు. "బాధపడకురా1 కొన్నిసార్లు ఇట్లాంటి సన్నివేశాలు తప్పవు. తేలికగా తీసుకోవాలి మరి. పూర్తి వివరాలు లేకుండా మనిషిని పట్టడం అంత తేలికా! నాదొక అనుభవం చెప్తాను విను" అన్నాడో లేదో "అది కాదురా. ఇది వరకు ఆడిట్ పనిమీద విశాఖపట్నం వెళ్ళి పేరు తెలియకుండా మా మామయ్య ఇంటి అడ్రస్ తెలుసుకున్నాను కదా! కాకపోతే కొంచెం కృషిచేస్తే అబ్బిగాడు దొరుకుతాడేమో అని ఆశపడ్డాను" అన్నాడు. వాతావరణం తేలిక పరచడానికి సురేష్ " ఆ కథనం కూడా వినిపించాలి మమ్మల్ని చరితార్థుల్ని చెయ్యి" అని ప్రోత్సహించాడు.

"మా మామయ్య (మేనత్త భర్త) మునిసిపల్ కమీషనర్, నేను సి.ఏ. చేస్తున్నప్పుడు బ్యాంకాడిట్ పని మీద విశాఖ వెళ్ళాను. 4 రోజులు ఆడిట్ పని పూర్తి చేసుకుని మా అత్త, మామయ్యల ఫోన్ నెంబరైనా నాన్నగారి నడిగి తీసుకోలేదే అని నన్ను నేను తిట్టుకుంటూ సరే ఇంత పట్టణంలో కమీషనర్ ఇల్లు పట్టలేనా అని 4,5 గురిని అడిగితే పేరడిగారు. ఎంత బుర్రబద్దలు కొట్టుకున్నా ఆయన పేరు గుర్తుకురాలేదు. ఇదేం జబ్బో, నాకు ఒకపట్టాన అలవాటులేని పేర్లు వెంటనే గుర్తుకు రావు అవున్లే 2,3, ఏళ్ళకు ఒకసారి కలవడం, వరసకు మామయ్య కాబట్టి పేరవసరం రాకపోవడం, తండ్రి చాటు పెంపకం, పేరు గుర్తుంచుకొనే సందర్భం కలగలేదుమరి. కొన్ని షాపుల్లో కొంతమంది 50, 55 మధ్య వయస్సున్న వాళ్ళని కదిలించి చూసాను. వినుగు చెందని

"ఒకరోజు మాగ్న సూపర్ మార్కెట్లో మా కజిన్ వాళ్ళ అత్తగారు కనిపించారు. ఆవిడని అంతకు ముందు 2,3 సార్లు కలిసాను. ఆ ఆనందంలో గబగబా దగ్గరకు వెళ్ళి "ఏమండీ, మీరు మా చిట్టి అత్తగారు కదా!", అన్నాను. ఆవిడ విసుగ్గా నాకు ముగ్గురు కోడళ్ళున్నమాట నిజమేకాని చిట్టెవరో నాకు తెలియదు" అని నన్ను ఎగాదిగా చూసింది. ఎంత ప్రయత్నించినా నా కజిన్ అసలు పేరు గుర్తుకు రాలేదు.

విక్రమార్కుడిలా ముందుకు సాగిపోతూ వుంటే ఒక రిక్షా అతను విని "అయ్యా బాబోయ్. కమీషనరయ్యగారా! నాకు తెల్సండి. ఆళ్ళ అమ్మాయి గారిని నేనే సంగీతం కలాసుకు తీసుకెళ్ళేది! అని నా నెత్తిన పాలుపోసాడు. బ్రతుకు జీవుడా అనివాడి సైకిల్ రిక్షా ఎక్కి వాడి వాగుడుకి చెవులప్పగించాను. అత్తా వాళ్ళ గుమ్మం బయట నుంచే "అమ్మగారు, హైదరాబాదు నుంచి చుట్టాలొచ్చారమ్మా! నానే తీసుకొచ్చీసినాను" అని ఇకిలించాడు. ఇంక మా అత్తయ్య "అదేమిట్రా, నాన్ననడిగి అడ్రసు తీసుకోరూ, అయినా మా పెళ్ళయి 15 ఏళ్ళయింది. ఇంతవరకు మామయ్యగారి పేరు తెలియకుండా ఎట్లా వున్నావురా! అసలు ఆఫీసు పని మనస్సు పెట్టి చేస్తావా లేక ఫైళ్ళపేర్లు మర్చిపోయి బాసు దగ్గర చీవాట్లు తింటావా" అని దులిపేసింది. అఫ్‌కోర్స్, చివాట్ల తరువాత మంచి ఉప్మా, పెసరట్లు కూడా పెట్టిందనుకోండి! అదీ పేర్లతో నాకొచ్చిన తంటా అని సుదీర్ఘ ఉపన్యాసం యిచ్చాడు రమేష్.

సరే! నా అనుభవం విను మరి అని సురేష్ అందుకున్నాడు. "ఒకరోజు మాగ్న సూపర్ మార్కెట్లో మా కజిన్ వాళ్ళ అత్తగారు కనిపించారు, ఆవిడని అంతకు ముందు 2,3 సార్లు కలిసాను. ఆ ఆనందంలో గబగబా దగ్గరకు వెళ్ళి "ఏమండీ, మీరు మా చిట్టి అత్తగారు కదా!", అన్నాను. ఆవిడ విసుగ్గా నాకు ముగ్గురు కోడళ్ళున్నమాట నిజమేకాని చిట్టెవరో నాకు తెలియదు" అని నన్ను ఎగాదిగా చూసింది. ఎంత ప్రయత్నించినా నా కజిన్ అసలు పేరు గుర్తుకు రాలేదు, చిన్నప్పటి నుంచి చిట్టి, చిట్టి అనటమే గాని నాకేం తెల్సు. పెళ్ళి తరువాత దాని ముద్దుపేరు భద్రంగా పుట్టింట్లోనే వదిలేసిందని వాళ్ళ అత్తగారికి కూడా చిట్టి దాని ముద్దుపేరని తెలియదని. సరే ఈ ధర్మ సంకటం తీర్చుకుందుకు సాయంత్రం అడ్రస్ పట్టుకుని శ్రీనగర్ కాలనీకెళ్తే చిట్టి చాలా సంతోషించింది. అప్పుడప్పుడొస్తూ వుండరా అని ఓపెనాఫర్ ఇచ్చి "అది సరేగాని అంత అలుసైపోయానా, కొత్త పెళ్ళికూతుర్ని నా పరువు తీస్తావా! చిట్టి పొట్టి అని మా అత్తగారితో అన్నావట ఇదేమైనా మర్యాదగా వుందా, చక్కగా 'ఆదిలక్ష్మి' అనే పేరుంటే చిట్టేంటి అని దులిపేసింది. తను 22 ఏళ్ళు పిలిపించు కుంటే లేని తప్పు నేను అంటే అంత చిన్నపుచ్చు కునేందుకేముందో నాకు అంతు పట్టలేదు.

ఇంటికొచ్చాక కాఫీ ఇస్తూ సురేష్ వాళ్ళావిడ అడిగింది 'అబ్బిగాడు దొరికాడా' అని. ఇద్దరూ మొఖాలు చూసుకున్నారు. సురేష్ వాళ్ళవిడకి సీను అర్థమయ్యింది. పకపకా నవ్వుతూ "భలే వాళ్ళండీ మీరు. పేరు తెలిస్తేనే పూణేలో మా ఫ్రెండ్ వాళ్ళింటికి వెళ్ళి మనిషిని కలిసేందుకు 2 గంటలు పట్టింది. ఎరండవాణీలో అపార్ట్‌మెంట్లో ఒకే ఫ్లోర్‌లో యిద్దరు బాల సుబ్రహ్మణ్యన్‌లున్నారు. సరైన మనిషిని పోల్చుకోవడానికి 2గంటలు పట్టింది అని తన అనుభవం కూడా జోడించింది.

నిజమే. లక్షణంగా తల్లితండ్రులు బాలసార ముచ్చట్లు జరిపించి చక్కటి పేర్లు పెడితే, బొడ్డుకోసి పేర్లు ముద్దుపేర్లు అలవాటు చేసుకుని అవసరానికి అసలు పేరు గుర్తుకు రాక నానా తంటాలు పడాలి. పేరులో ఏముంది అని అనుకుంటాం గాని మతిమరుపు రాయుళ్ళకు ఒక పేరు గుర్తుంచుకోకపోవడమే గగనమైతే రెండు పేర్లు గుర్తుంచుకోవడం జ్ఞాపకశక్తికి పరీక్షేమరి. ఒక్కొక్కప్పుడు అవమానాలు కూడా తప్పవు అని నిట్టూర్చాడు రమేష్.

♣